ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.07.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సమాజ శ్రేయస్సు కోసం ఆయుర్వేదంలో సరికొత్త సాంకేతికతలను అవలంబించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
2. దేశీయ సెమీకండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడానికి 1 లక్షా 27 వేల 500 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ కేటాయింపులతో 'సెమికాన్ 2.0' పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
3. భారత్, బ్రిటన్ ల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక , వాణిజ్య ఒప్పందం వల్ల దేశంలోని రైతులు, MSME లకు సరికొత్త ప్రోత్సాహం లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.
4. ఫిఫా వరల్డ్ కప్ లో భాగంగా అమెరికాలోని అట్లాంటాలో ఈ రాత్రి జరిగే రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ లో అర్జెంటీనా, ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**

సమాజ శ్రేయస్సు కోసం ఆయుర్వేదంలో సరికొత్త సాంకేతికతలను అవలంబించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో జరిగిన సౌశ్రుతం 2026 ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేదం , యోగాలను ప్రపంచ వేదికపై సరికొత్త శక్తితో నిలిపిందని చెప్పారు. ఆయుర్వేద శస్త్రచికిత్సను శాస్త్రీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయడంపై ముర్ము హర్షం వ్యక్తం చేశారు. డిజిటల్ ఆరోగ్య సమగ్రత, ఆధునిక పరిశోధనల ద్వారా ఆయుర్వేదానికి ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

బైట్ ... ముర్ము, రాష్ట్రపతి

NSD

**CABINET**:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. కేంద్ర సమాచార , ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్, వారణాసి నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించి , పట్టణ రవాణాను మెరుగుపరచడానికి రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించిందని తెలిపారు.

**Byte- Ashwini-Vaishnav--Kashi**

దేశీయ సెమీకండక్టర్ రంగాన్ని బలోపేతం చేయడానికి 1 లక్షా 27 వేల 500 కోట్ల రూపాయల భారీ బడ్జెట్ కేటాయింపులతో 'సెమికాన్ 2.0' పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో మొబైల్ ఫోన్ల ఉత్పాదకతను భారీగా పెంచడం కోసం రాబోయే ఐదేళ్ల కాలానికి గాను 62 వేల 500 కోట్ల రూపాయల బడ్జెట్ వ్యయంతో ప్రత్యేక పథకాన్ని ఆమోదించారు. ఈ పథకం ద్వారా సుమారు 39 లక్షల కోట్ల రూపాయల విలువైన మొబైల్ ఉత్పత్తి జరగడమే కాకుండా దాదాపు 60 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**Byte ASHWINI-MPMS**

రైల్వే రవాణా రంగంలో ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లోని నాలుగు జిల్లాల పరిధిలో సుమారు 3 వేల 907 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 145 కిలోమీటర్ల మేర నెట్‌వర్క్ ను విస్తరించే రెండు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా యూరియా రంగంలో స్వయం సమృద్ధిని సాధించడానికి 'జాతీయ పెట్టుబడి విధానం-2026' కు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ విధానం దేశంలో నూతన గ్యాస్ ఆధారిత యూరియా ఉత్పాదక యూనిట్ల స్థాపనను ప్రోత్సహిస్తుంది.

**NSD**

**WORLD YOUTH SKILLS DAY**

భారతదేశాన్ని అంతర్జాతీయ నైపుణ్య కేంద్రంగా మార్చడానికి నమ్మకం, నాణ్యత, నిరంతర అభ్యసనంతో కూడిన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం 2026 వేడుకలు, స్కిల్ ఇండియా మిషన్ 11వ వార్షికోత్సవాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మన శ్రామిక శక్తిని కేవలం దేశీయ అవకాశాల కోసమే కాకుండా అంతర్జాతీయ కార్మికుల కోసం సిద్ధం చేయడంలో దేశానికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని మంత్రి పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా, నైపుణ్యాల శిక్షణను కేవలం ఉపాధి పొందే మార్గంగానే కాకుండా నిరంతర అభ్యసనంలో ఒక ముఖ్యమైన భాగంగా చూడాలని మంత్రి సూచించారు.

NSD

CETA

భారతదేశం, బ్రిటన్ ల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం ఈరోజు నుండి అమలులోకి వచ్చింది. దీంతో పాటు సామాజిక భద్రతా ఒప్పందం కూడా అమల్లోకి రావడం వల్ల బ్రిటన్‌లో పనిచేసే భారతీయ వృత్తినిపుణుల పోటీతత్వం మరింత బలోపేతం కానున్నాయి. ఈ చారిత్రాత్మక ఒప్పందం ద్వారా యూకే మార్కెట్‌లో 99 శాతం భారతీయ ఎగుమతులకు సుంకం లేని ప్రవేశం లభిస్తుంది. ఈ ఒప్పందాల వల్ల మార్కెట్ ప్రాప్యత గణనీయంగా విస్తరిస్తుందని, వస్తు, సేవల వాణిజ్యం బలోపేతమవుతుందని, అలాగే వృత్తినిపుణుల సులభతర ప్రయాణానికి దోహదపడుతుందని ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ చెప్పారు. ఈ సమగ్ర ఒప్పందం వల్ల దేశంలోని రైతులు, యువ పారిశ్రామికవేత్తలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరికొత్త ఉత్సాహం లభించడంతో పాటు, పలు కీలక రంగాలు యూకే మార్కెట్లో పటిష్టమైన స్థానాన్ని పొందుతాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

NSD

**INDIA UK FTA REACTION**

భారత్-బ్రిటన్ ల మధ్య కుదిరిన సమగ్ర ఆర్థిక , వాణిజ్య ఒప్పందం అమల్లోకి వచ్చిన మొదటి రోజే భారత్ నుండి 140 మిలియన్ల విలువైన వస్తువులు బ్రిటన్ కు ఎగుమతి అవుతున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ ఒప్పందం 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతకు అనుగుణంగా ఉందన్నారు. ఇది ఇరు దేశాల మార్కెట్లలో సరికొత్త అవకాశాలు కల్పిస్తుందని, వస్తువుల వ్యాపారంతో పాటు సేవా రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.

NSD

**SHAH – FTA**

భారత్-యూకే మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి రావడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం ద్వారా టెక్స్ టైల్స్, లెదర్, ఇంజనీరింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, ఫార్మాస్యూటికల్స్, MSME వంటి రంగాల తో కలిపి 99 శాతం భారతీయ ఎగుమతులకు సుంకం లేని మార్కెట్ ప్రాప్యత లభిస్తుందని అమిత్ షా పేర్కొన్నారు.

NSD

**FIFA World Cup**

ఫిఫా వరల్డ్ కప్ లో భాగంగా అమెరికాలోని అట్లాంటాలో జరిగే రెండవ సెమీ ఫైనల్ మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఇంగ్లాండ్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 12 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు జరిగిన మొదటి సెమీఫైనల్లో ఫ్రాన్స్‌పై 2-0 తేడాతో గెలిచిన స్పెయిన్ ఫైనల్‌కు చేరుకుంది.

NSD

**శ్రీ అమరనాథ్ జీ యాత్ర సమీక్ష**

జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్‌ను సందర్శించి, అమరనాథ్ యాత్ర ఏర్పాట్లను సమీక్షించారు. యాత్రికులకు ఎలాంటి లోటుపాట్లు

లేకుండా రిజిస్ట్రేషన్ , వసతి, ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్థానిక హ్యాండ్లూమ్ ప్రొడక్ట్స్, పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

NSD

**IMD**

ఒడిశాలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు , అలాగే అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. దీంతో పాటు ఈశాన్య భారతదేశం , బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్‌లలోని కొన్ని ప్రాంతాలలో రేపటి వరకు భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాబోయే రెండు రోజుల్లో అండమాన్ , నికోబార్ దీవులు , జమ్మూ కాశ్మీర్ , ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఉరుములు , మెరుపులతో కూడిన వర్షాలు , బలమైన ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

NSD

**TTD**

శ్రీవారి దర్శనం, వసతి గదులు, ఆర్జిత సేవలను కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీహెచ్. వెంకయ్య చౌదరి భక్తులకు విజ్ఞప్తి చేశారు. నకిలీ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా భక్తుల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడే సోషల్ మీడియా ప్రచారాలు, అక్రమ దళారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

DESK

**SHAILESH DP-I 15-07-2026**

**REV. PREZ - AYURVEDA**

President Droupadi Murmu has called for the adoption of the latest techniques in Ayurveda for the greater good of society. Addressing the inaugural function of Saushrutam 2026 in New Delhi today, the President said that the Central government has established Ayurveda and Yoga on the global stage with renewed energy. She expressed satisfaction that efforts are being made to establish the ancient tradition of Ayurvedic surgery on scientific standards.

**(Byte - Droupadi Murmu)**

The President said the Ministry of AYUSH is working closely with the

World Health Organization to strengthen the global standardisation of Ayurvedic healthcare. She noted that standardized documentation, digital health integration, and the effective use of modern scientific research techniques will help enhance the worldwide acceptance of Ayurveda. The President Murmu expressed confidence that the deliberations at the symposium will generate new knowledge and further strengthen international cooperation in the field of Ayurvedic surgery.

**<><>DIPENDRA/1358 HRS**

**CETA**

The Comprehensive Economic and Trade Agreement (CETA) between India and the United Kingdom came into effect today. Simultaneously, the Agreement on Social Security also referred to as the Double Contribution Convention also became effective, reinforcing the mobility and competitiveness of Indian professionals in the United Kingdom. The landmark deal grants zero-duty access to 99 per cent of Indian exports in the UK market. Vice President C P Radhakrishnan emphasized that these agreements will significantly expand market access, strengthen trade and services, and facilitate greater mobility for professionals. Prime Minister Narendra Modi said, CETA will give a fresh momentum to India's farmers, entrepreneurs and MSMEs along with several vibrant sectors gaining stronger access to the UK market.

**SANJIO EP-1 15.07.2026**

**SHAH- FTA**

Home Minister Amit Shah hailed the India-UK Free Trade Agreement that comes into force today. In a social media post, he said that the treaty is set to unlock untapped potential across labour-intensive industries, offering zero-duty market access for 99 percent of Indian exports, including those in textiles, leather, engineering, food processing, pharmaceuticals and MSME. He described the agreement as a testament to the vision of pro-people diplomacy that the government upholds. Mr Shah stated that the treaty will also extend significant exemptions to Indian professionals in the UK while strengthening the ties between the two nations.

**<><>AMAN/1508 HRS**

**SANJIO EP-I 15-07-2026**

**MSDE-WORLD YOUTH SKILLS DAY**

Union Minister for Skill Development and Entrepreneurship Jayant Chaudhary has emphasized that India must build a skilling ecosystem based on trust, quality and lifelong learning to make the country the global skill capital. Addressing the World Youth Skills Day 2026 celebrations and the 11th anniversary of the Skill India Mission in New Delhi today, the Minister said that this year's theme "Skilling for a Shared Future" reflects the country's commitment to preparing its workforce not only for domestic opportunities but also for global labour markets. The Minister said skilling should no longer be viewed merely as a means to secure employment but as an integral part of lifelong learning, in line with the National Education Policy (NEP). Mr Chaudhary underlined that India is positioning itself as a trusted partner in global value chains and labour mobility. He stressed that every skilling intervention must reflect quality and credibility. The Minister expressed concern over the low participation of women in non-traditional trades such as welding, electrician and automotive mechanics. He said the Ministry's newly formed Gender Mainstreaming Committee would work towards increasing women's participation in designing and implementing skill development programmes.

**PRIYA/1554 HRS**

**SANJIO EP-1 15.07.2026**

**CABINET**

The Union Cabinet today approved 6-lane Greenfield Elevated Corridor covering over 46 kilometers between National Highway-19 and Varanasi Ring Road in Uttar Pradesh on Hybrid Annuity Model, improving urban mobility. Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said that the total capital cost of the project stands over 14 thousand 4 hundred crore rupees and will provide seamless connectivity between NH-19 and the Varanasi Ring Road, significantly decongesting the city's road network and improving urban mobility. It is expected to reduce the average travel time across the project influence area from approximately 60 minutes to 20 minutes. He added that the project will significantly improve connectivity to major religious, educational and cultural landmarks.

**Cabinet has also approved the development of a over 43 km, 6/4-lane Elevated Corridor connecting NH-31 and the Varanasi**

**Ring Road along the River Varuna for decongestion of Varanasi city in Uttar Pradesh The Project entails a total capital cost of over 10 thouand 998 crore rupees. The project will reduce travel time between NH-31 and Kashi Railway Station from approximately 40 minutes to 20 minutes, a reduction of nearly 50 percent.**

**Byte- Ashwini Vaishnaw**

Mr Vaishnaw said that the cabinet has approved Semicon 2.0 with a budgetary outlay of 1 lakh 27 thousand 500 crore rupees to strengthen India's semiconductor design and manufacturing ecosystem. He said that building on the momentum of Semicon 1.0, the scheme aims to further the government's commitment to putting India on the global semiconductor map. He said that the scheme will support economic growth, strengthen supply chain resilience, and establish technological leadership in critical sectors. The Minister said that Semicon 2.0 seeks to holistically build the semiconductor ecosystem through six pillars- Design, Machines and materials, Setting up more fabs, Further strengthening the ATMP-OSAT industry and Research and Development.

**Byte- Vaishnaw**

Cabinet also approved the Mobile Phone Manufacturing Scheme with a budgetary outlay of 62 thousand 500 crore rupees. Mr Vaishnaw said that the scheme will be implemented for the next 5 years. He said that the scheme will provide incentive support of 2.25 percent to 5 percent on eligible sales for manufacturing mobile phones in the country. The minister said that an additional incentive of up to 1.5 percent is linked to domestic sourcing of key components and sub-assemblies. He said the scheme is expected to generate cumulative mobile phone production of approximately 39 lakh crore during its tenure. It is also expected to create around 60, thousand direct jobs.

**Byte- Vaishnaw**

The Cabinet approved two multitracking projects covering four districts across Odisha and Jharkhand, expanding the Indian Railways network by about 145 km. The Project includes Paradeep-Haridaspur Doubling in Odisha and Rajkharsawan-Dangoaposi 4th Line in Jharkhand. With a total estimated cost of approximately 3 thousand 907 crore rupees, the projects are expected to be completed by 2030-31. The Cabinet also approved the National

Investment Policy for Urea-2026 for Atmanirbhar Bharat

(NIPU-2026). The Policy seeks to encourage new investments in the urea sector for setting up gas-based urea manufacturing units in the country, helping achieve the goal of self-sufficiency. The new policy includes key changes such as separation of fixed and variable costs for greater transparency. Introduction of a Return on Equity (RoE) band with a floor of 12 percent and a ceiling of 16 percent. Mitigation of foreign exchange risk through conversion of fixed cost into Indian rupees after four years based on prevailing exchange rates. The changes are estimated to result in savings of over 250 crore rupees per plant established under NIPU-2026 compared to NIP-2012.

**><>ANAND/AMAN/1555 HRS**

**SANJIO EP-II 15-07-2026**

**FIFA WORLD CUP**

In FIFA World Cup Football, defending champions Argentina will take on England in the second semifinal match at Atlanta in US tonight. The match is scheduled to begin at 12.30 AM, Indian Time. Earlier, Spain stormed into the final of the tournament after registering a 2-nil victory over France in the first semi-final clash in Texas last night.

**<><><> PARAS/NET/CB/1700**

**SANJIO:MEENU EP-I 15-07-2026**

**J&K-SHRI AMARNATH JI YATRA**

Lieutenant Governor Manoj Sinha today visited the Bhagwati Nagar Yatri Niwas in Jammu and reviewed the facilities and services in place for the ongoing Shri Amarnath Ji Yatra. Akashvani Jammu Correspondent reports that the LG interacted with the officials from J&K Police, Army, Security Forces, Shrine Board, and Civil Administration, and took stock of the measures taken to facilitate the comfortable stay of the pilgrims. He commended their hard work and urged them to treat every Yatri as a divine guest. The LG stressed on ensuring flawless registration, comfortable lodging, and smooth travel arrangements for all devotees of Baba Barfani. He also emphasised showcasing Jammu and directed officials to organize sightseeing tours to Jammu Division's key spiritual and tourism spots, while actively promoting local handicraft and handloom products.

**<><><>N. Gulshan Raina /Jammu/MAIL/1710**

**SANJIO EP-I**

**15-07-2026**

**INDIA UK FTA REACTION**

The goods worth 140 million are being exported to the United Kingdom from India on the first day of the Comprehensive Economic and Trade Agreement. Addressing a press conference in New Delhi today, Secretary, Commerce and Industry Ministry Rajesh Agarwal said that this agreement is completely aligned with Prime Minister Narendra Modi's vision for Viksit Bharat by 2047. He said, this is one of the most aspirational and biggest trade agreements, which will open up opportunities in market access on both sides. The secretary said that this will not only give a boost to the country's merchandise trade but also give a boost to services in coming days.

**(Byte - Rajesh Agarwal)**

Talking to Akashvani News, High Commissioner of UK to India, Lindy Cameron said that this agreement is a great deal for both sides.

**(Byte - Lindy Cameron)**

Talking to Akashvani News, Chairman of Apparel Export Promotion Council (AEPC) Dr A Sakthivel said that due to this agreement, exports will be doubled in one and a half years.

**(Byte - A Sakthivel)**

Talking to Akashvani News, Tarun Bajaj of Agricultural and Processed Food Products Export Development Authority said this agreement will be beneficial for agricultural and processing sector.

**(Byte - A Sakthivel)**

Talking to Akashvani News, Executive Director of Gem and Jewellery Export Promotion Council Sabyasachi Ray said that the Gems and Jewellery sector will be immensely benefited by this agreement.

(**Byte - Sabyasachi Ray)**

**<><>DIPENDRA/1810**

**SHAILESH DP-1**

**15/07/2026**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red color warning for heavy to very heavy rainfall, with isolated extremely heavy rainfall, over Odisha today. Heavy rainfall is also expected over parts of North

East India, Bihar, West Bengal and Uttarakhand till tomorrow. The Weather Agency has also predicted thunderstorms accompanied by lightning and gusty winds over the Andaman and Nicobar Islands, Jammu and Kashmir, Andhra Pradesh, Karnataka, and Telangana during the next two days.

Furthermore, heat wave conditions are expected over Tamil Nadu, Puducherry, and Karaikal for the day. According to the Met Department, hot and humid weather conditions are expected over Delhi, Haryana, Chandigarh, Punjab, Rayalaseema, and Uttar Pradesh till tomorrow.

**SAMARTH/1255 HRS**